కులు బస్సుల కోసం ఆందోళనకు దిగారు.

ఈనాడు 26.5.2025

# తెలంగాణ పల్లె గొంతుక అన్నవరం

**కరీంనగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే:** నివాసం పట్టణమే అయినా నగర మకిలీని అంటించుకోకుండా స్వచ్ఛమైన పల్లెకవిగా జీవించడం కవి అన్నవరం దేవేందర్ ప్రత్యేకత అని కేంద్ర సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ సభ్యుడు ప్రసేన్ అన్నారు. ఆదివారం సాయంత్రం కరీంనగర్ ఫిలింభవన్‌లో కేంద్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో 'కవి సంధి' కార్యక్రమంలో ఆయన దేవేందర్ సాహిత్య కృషిని ప్రశంసించారు. ఒకనాడు హైదరాబాద్, విజయవాడ, వైజాగ్‌లకే పరిమితమైన కేంద్ర సాహిత్య అకాడమీ కార్యకలాపాలను కరీంనగర్, వరంగల్, మహబూబాబాద్‌కు విస్తరించినట్లు తెలిపారు.



మాట్లాడుతున్న కేంద్ర సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ సభ్యుడు ప్రసేన్, వేదికపై అన్నవరం దేవేందర్

## ధిక్కరించిన స్వరం నా కవిత్వం

బాపమ్మ, తాతయ్యల భాషా స్ఫూర్తితో నాలుగు దశాబ్దాల్లో చూసిన పోరాటాలు..మట్టి ప్రజల ఆర్తి నుంచి నన్ను నేను ధిక్కరించే స్వరం కవిగా ఎదిగేందుకు దోహద పడ్డాయని అన్నవరం దేవేందర్ అన్నారు. కవి సంధి కార్యక్రమంలో ఆయన తన కవిత్వ జీవన యాత్రను వివరించారు. అనంతరం ప్రేక్షకులు, కవులు అడిగిన ప్రశ్నలకు కవి అన్నవరం దేవేందర్ సమాధానమిచ్చారు. సమావేశం ఆరంభంలో శనివారం మృతి చెందిన సీనియర్ పాత్రికేయుడు ఎండీ.మునీర్, కరీంనగర్ కవి మెరుగు అంజయ్యలకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సాహితీవేత్తలు నలిమెల భాస్కర్, జూకంటి జగన్నాథం, నగునూరి శేఖర్, టీవీఎన్.స్వామి, సి.వి. కుమార్, మాడిశెట్టి గోపాల్, గాజోజు నాగభూషణం, బొద్దుల లక్ష్మయ్య, కల్వకుంట్ల రామకృష్ణ తదితర కవులు, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.